అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
శుక్రవారం 4, ఏప్రిల్ 2025 | సంపుటి :02 | సంచిక :48 | పేజీలు :05



## పాలకుర్తిలో బలగం వేణు..

- ఎల్లమ్మ సినిమా లొకేషన్స్ పరిశీలన
- పద్మశ్రీ గడ్డం సమ్మయ్యకు సన్మానం

5లో..

చైల్డ్ రైట్స్ కమిషన్ చైర్‌పర్సన్‌గా

## సీతా దయాకర్‌రెడ్డి



- సభ్యులుగా మరో ఆరుగురి నియామకం

3లో..




ఆరు నెలలు అవుతున్నా పురోగతి లేని రాయపర్తి బ్యాంకు దోపిడీ కేసు

# రికవరీ ఇంకెప్పుడు?

- నవంబర్ 19న సుమారు 20 కిలోల బంగారు ఆభరణాలు చోరీ..
- డిసెంబర్‌లో ముగ్గురి పట్టివేత.. పరారీలోనే కీలక నిందితులు
- వారి వద్దే మిగిలిన 90శాతం సొమ్ము ..!
- పోలీసులు పట్టించుకోవడం లేదనే విమర్శలు
- నగల కోసం బ్యాంకు చుట్టూ తిరుగుతున్న బాధితులు
- ఇవాళ బ్యాంక్‌కు తాళంవేసి ఖాతాదారుల ఆందోళన
- అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం

4లో..

వరంగల్ జిల్లా రాయపర్తిలోని ఎస్‌బీఐ బ్యాంక్‌లో చోరీ జరిగి ఆరు నెలలు అవుతున్నా పోలీసులు కేసును ఛేదించలేకపోతున్నారు. సుమారు 20 కిలోల బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లగా, 15 రోజుల్లో దొంగల ఆచూకీని తెలుసుకుని ముగ్గురిని పట్టుకుని 2.520 కిలోల నగలు స్వాధీనం చేసుకున్నారు. మరో ముగ్గురు కీలక నిందితులు పరారీలో ఉండగా వారిని పట్టుకోవడంలో, సొత్తును రికవరీ చేయడంలో పోలీస్ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నగల కోసం బాధితులు నిత్యం బ్యాంకు చుట్టూ తిరుగుతూ తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నా ఫలితం లేకుండా పోతోంది. ఈ నేపథ్యంలోనే ఇవాళ ఎస్‌బీఐ బ్యాంకు ముందు ఖాతాదారులు ఆందోళనకు దిగారు. సిబ్బందిని బయటకు పంపి బ్యాంక్‌కు తాళం వేసి బైఠాయించారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆరు నెలలు అవుతున్నా రేపు, మాపు అంటూ బ్యాంక్ చుట్టూ తిప్పుకుంటున్నారని, అసలు తమ ఆభరణాలు రికవరీ చేస్తారా.. లేదా అని మండిపడ్డారు.

\- అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

## 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం..



- దశలవారీగా ఖాళీల భర్తీ ..
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- పరకాలలో మెగా జాబ్ మేళా..

5లో..

## హన్మకొండ జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపు

- బాంబు పెట్టామని మెయిల్ ..
- బాంబ్ స్క్వాడ్, జాగిలాలతో పోలీసుల తనిఖీలు
- అంగతకుడు ఎవరన్న కోణంలో దర్యాప్తు

3లో..

# లంచగొండి ఇంజినీర్లు!

### పీఆర్, ఇరిగేషన్, ఆర్‌అండ్‌బీలో అవినీతి ఆఫీసర్లు

- వరుసగా ఏసీబీ వలకు చిక్కుతున్న అధికారులు
- ఆరు నెలల్లో పదిమందికిపైగా పట్టివేత
- తాజాగా సంగారెడ్డి జిల్లాలో నీటిపారుదలశాఖ ఏఈ..
- రూ. 1 లక్ష తీసుకుంటూ దొరికిపోయిన రవి కిషోర్
- రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న అవినీతి నిరోధక శాఖ..

3లో..

అవినీతి అధికారులపై ఏసీబీ కొరడా ఝుళిపిస్తోంది. లంచావతారుల భరతం పడుతూ ఆటకట్టిస్తోంది. వరుస సోదాలు, ఆకస్మిక దాడులతో అక్రమార్కుల గుండెల్లో దడ పుట్టిస్తోంది. ముఖ్యంగా ఇటీవల పంచాయతీరాజ్, నీటి పారుదల, ఆర్ అండ్ బీ శాఖల్లోని ఇంజినీర్లు వరుసగా ఏసీబీకి చిక్కుతుండటం చర్చనీయం అవుతోంది. ఆరు నెలల్లోనే పది మందికిపైగా ఆఫీసర్లు పట్టుబడ్డారు. తాజాగా సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల నీటి పారుదలశాఖ అసిస్టెంట్ ఇంజినీర్ రవికిషోర్ రూ. లక్ష లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయాడు.



\- అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

శుక్రవారం
04.04.2025
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

# రాజ్యాంగ విలువల్ని కాపాడుదాం

- **జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

అక్షర దర్బార్,శాయంపేట : రాజ్యాంగ విలువల్ని కాపాడుకుందామని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ అన్నారు. ఏఐసీసీ పిలుపుమేరకు శాయంపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గట్ల కానిపర్తి గ్రామంలో నిర్వహిస్తున్న పాదయాత్రకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి గ్రామంలోని రైస్ మిల్లు నుండి వీధి వీధుల్లో గుండా పాదయాత్ర చేస్తూ అంబేద్కర్ కూడలికి చేరుకుని, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజ్యాంగ విలువల్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి ప్రజల్లో అవగాహన కల్పించడానికే జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. కులగణనలో తెలంగాణ ఒక రోల్ మోడల్ గా నిలిచిందని అన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, గాంధీ పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనతో కూడిన ఒక పవిత్ర గ్రంథం అని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను, సిద్ధాంతాలను అమలు చేయాల్సిన సమయం వచ్చిందని అన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందని అన్నారు. అమిత్ షా అంబేద్కర్ ను పార్లమెంటు సాక్షిగా అవమానించారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ మరపల్లి రవీందర్, వేజెస్ బోర్డు మెంబర్ బాసాని చంద్రప్రకాష్, మాజీ ఏఎంసీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బోనపల్లి రఘుపతి రెడ్డి, మాజీ ఎంపిటిసి కొమ్మల భాస్కర్, మాజీ సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు చిందం రవి, మార్కండేయ, కట్టయ్య, రాజేందర్, వరదరాజు, దుబాసి కృష్ణమూర్తి, శాయంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాదు నాగరాజ్, మోతే వెంకటేశ్వర్లు, పల్లెబోయిన రాజు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర




# ఘనంగా ప్రమాణస్వీకార మహోత్సవం

**అధ్యక్షుడిగా నాగుర్ల వెంకటేశ్వర్లు**

అక్షర దర్బార్, పరకాల : వరంగల్ శివనగర్ లోని ది ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎన్నికల అథారిటీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, సభ్యులు సదానందం, వెంకట్రావు లు అధ్యక్షులుగా నాగుర్ల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా గౌరిశెట్టి నాగరాజు, కోశాధికారిగా బొద్దిరెడ్డి నరసింహారెడ్డిని ప్రమాణం స్వీకారం చేయించారు. కార్యక్రమంలో పలు తీర్మానాలు ప్రవేశపెట్టి వాటిని ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భగా అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డీలర్స్, కార్యవర్గం సహకారంతో అన్ని పనులను పూర్తి చేశామని అన్నారు. డీలర్స్ శ్రేయస్సే ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు. ప్రధాన కార్యదర్శి గౌరీశెట్టి నాగరాజు అసోసియేషన్ ఆర్థిక లావాదేవిలను వివరించారు.

# నాపాక ఆలయంలో కూచిపూడి భరతనాట్యం

అక్షర దర్బార్, చిట్యాల : మండలంలోని నైన్ పాక గ్రామ శివారులోని నాపాక సర్వతోభద్ర దేవాలయ ప్రాంగణంలో సీతారామూల కళ్యాణ మహోత్సవం సందర్భంగా శనివారం కూచిపూడి, భరతనాట్యం కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు యాదండ్ల రాజయ్య శుక్రవారం తెలిపారు. కార్యక్రమానికి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పలువురు రాజకీయ నాయకులు హాజరవుతారని తెలిపారు. అతి ప్రాచీన నాపాక దేవాలయ ప్రాంగణంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ యాదడ్ల రాజయ్య తెలిపారు.



# శాయంపేట పీఎస్ లో సీపీ తనిఖీ

అక్షర దర్బార్,శాయంపేట: వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ శాయంపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. స్టేషన్ పరిధిలో సెక్టార్ వారీగా సిబ్బంది నిర్వహిస్తున్న విధులు, వారి పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత సెక్టార్ సిబ్బందిని అడిగి తెలిసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు పలుసూచనలు చేస్తూ నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, ఇందుకొసం నగరంలో నిరంతం పోలీసులు పెట్రొలింగ్ నిర్వహించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు సూచించారు.పోలీస్ కమిషనర్ వెంట ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, పరకాల ఏసీపీ సతీష్ బాబు, శాయంపేట సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ రంజిత్, ఎస్.ఐ పరమేశ్వర్ పాల్గోన్నారు.






# గురుకులంలో సత్తా చాటిన 'శ్రీవాగ్దేవి' విద్యార్థులు

అక్షర దర్బార్, మల్హర్ : తాడిచెర్లలోని శ్రీవాగ్దేవి విద్యాలయంలో 4వ తరగతి విద్యార్థులు ఐదో తరగతి ప్రవేశానికి గురుకుల పరీక్షల్లో నాలుగు సీట్లు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్స్ కొలిపాక రాజ్ కుమార్, బూడిద సదానందం శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడారు గురుకులంలో సీట్లు సాదించినవారిలో పోట్ల గౌతమ్,వేముల శివకుమార్, ఇందారపు రుత్విక, ఇందారపు నిహాల్ తదితర విద్యార్థిని,విద్యార్థులు ఉన్నారని, వారికి అభినందనలు తెలియజేశారు.



# అంగన్వాడీ సెంటర్ లో హెల్త్ డే వేడుకలు

అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండల కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్లలో శుక్రవారం గ్రామస్థాయి సామాజిక ఆరోగ్య దినాన్ని పాటించారు ఈ సందర్భంగా పిల్లలు, తల్లులు, కిశోర బాలికల చేత హ్యాండ్ వాష్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం క్రోసూరు పల్లి అంగన్వాడి సెంటర్ లో ఏ ఎల్ ఎం ఎస్ సి కమిటీ సభ్యులుగా అంబాల ప్రణూష పుల్ల శ్రావిక మౌనిక కోమల, బి ఓ ఏ లుగా అల్లకొండ కోమల మాదాసు సహన, ఆశ కృష్ణవేణి, కిషోర బాలిక సిరి, గుండ సుష్మిత, ఆకుల లతను ఎన్నుకున్నారు. కార్యక్రమాలలో అంగన్వాడీ టీచర్లు చింతల సంధ్యారాణి, పుల్ల భాగ్యమ్మ, కనకం సుజాత అరుణ ఆయాలు పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# బకాయిలు చెల్లించాలి

**ఆర్టీసీ డిపో ఎదుట**

**ఆర్టీసీ విశ్రాంతి ఉద్యోగుల ధర్నా**

అక్షర దర్బార్ మహబూబాబాద్ : మహబూబాబాద్ ఆర్టీసీ డిపో ఎదుట శుక్రవారం రోజున రిటైర్డ్ ఉద్యోగుల ఆధ్వర్యంలో డిపో ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది . ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి విశ్రాంతి ఉద్యోగులు పట్టాభి లక్ష్మయ్య గుడెల్లి బిక్షపతి మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా పెండింగుల్లో ఉన్న 2017 ఏరియర్స్ వెంటనే చెల్లించాలని 2022 నుండి రావలసిన లీవ్ ఎన్కష్మంట్ మెంట్ వెంటనే ఇవ్వాలని వారు అన్నారు సిసిఎస్ బకాయిలు చెల్లించాలని రిటైర్డ్ అయిన వారికి అదే రోజు ఇవ్వాల్సిన గ్రాజిటివ్ ఇచ్చి ఆర్టీసీ కార్మికులకు పెన్షన్ సౌకర్యం లేనందున తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ముత్తయ్య మాచర్ల సుధాకర్ రంజాన్ హరికుమార్ బి ఎన్ రావు రాజమల్లు ఇవి చారి రాజమల్లు పుల్లారెడ్డి కోటయ్య తదితరులు పాల్గొన్నారు




# ఎస్ఎఫ్ఐ మహాసభలను జయప్రదం చేయండి

అక్షర దర్బార్, మహబూబాబాద్ : మహబుబాబాద్ జిల్లా కురవి మండలం లో శుక్రవారం రోజున ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో మహాసభ పోస్టర్ ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పట్ల మధు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఐదవ మహాసభలను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నిరంతరం విద్యారంగ సమస్యలపై పోరాడుతుంది అని వారు అన్నారు భవిష్యత్తు కార్య చరణకై ఈ మహాసభలు నిర్వహిస్తున్నామని వారు అన్నారు ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు ఎండి అమీర్ గుండ్ల రాకేష్ కొలిపాక వీరేందర్




కళ్యాణి ఆకాష్ మండలాల నాయకులు గణేష్ మహేష్ ప్రవీణ్ వినోద్ యాకన్న హరీష్ వెంకటేష్ పాల్గొన్నారు

## చైల్డ్ రైట్స్ కమిషన్ చైర్‌పర్సన్‌గా

# సీతా దయాకర్‌రెడ్డి

### సభ్యులుగా మరో ఆరుగురి నియామకం



అక్షరదర్బార్, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్‌గా మాజీ ఎమ్మెల్యే కొత్తకోట సీతా దయాకర్‌రెడ్డి నియమితులయ్యారు. సీతా దయాకర్ రెడ్డితో పాటు మరో ఆరుగురు సభ్యులను ప్రభుత్వం నియమించింది. కంచర్ల వందన గౌడ్, మర్రిపల్లి చందన, బి.అపర్ణ, గోగుల సరిత, ప్రేమలత అగర్వాల్, వచన్ కుమార్‌ను సభ్యులుగా నియమిస్తూ ప్రభుత్వ కార్యదర్శి అనితా రామచంద్రన్ ఉత్తర్వులు జారీ చేశారు. వీరంతా బాధ్యతలు స్వీకరించిన రోజు నుంచి మూడు సంవత్సరాలు లేదా వారికి 60 ఏళ్ల వయసు వచ్చే వరకు పదవిలో కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం సీతా దయాకర్‌రెడ్డికి నియామకపు ఉత్తర్వులు అందడంతో ఆమె శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.

# హన్మకొండ జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపు

- బాంబు పెట్టామని మెయిల్ ..
- బాంబ్ స్క్వాడ్, జాగిలాలతో పోలీసుల తనిఖీలు
- అంగతకుడు ఎవరన్న కోణంలో దర్యాప్తు

అక్షరదర్బార్, హన్మకొండ: హనుమకొండ సుబేదారిలోని జిల్లా కోర్టుకు బాంబ్‌స్క్వాడ్ తనిఖీలు కలకలం రేపాయి. గుర్తు తెలియని అగంతకుడు జిల్లా కోర్టులో బాంబు పెట్టామని ఏకంగా జడ్జికి మెయిల్ పంపినట్లు సమాచారం. వెంటనే అప్రమత్తమైన హనుమకొండ జిల్లా కోర్టు సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు బాంబు స్క్వాడ్ టీంతోపాటు అక్కడికి చేరుకున్నారు. హనుమకొండ కోర్టులోపల ఉన్నవారిని బయటకు పంపించారు. అనుమానాస్పద ప్రాంతాల్లో బాంబ్ స్క్వాడ్ టీం తనిఖీలు చేపట్టారు. పోలీసు జాగిలాలతో కోర్టు పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎలాంటి బాంబు లేకపోవడంతో ఊపిరిపీల్చుకున్నారు. ఫోన్ చేసిన నెంబర్ ఎవరిదని ఎంక్వైరీ చేస్తున్నారు. కోర్టులో నిజంగానే బాంబు ఉందా.. లేక బెదిరించాలని తమాషాకి అతను కాల్ చేశాడా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పరామర్శ..



అక్షర దర్బార్, మహబూబాబాద్ : మహబూబాబాద్ మాజీ ఎంపీటీసీ ముత్యం వెంకన్న తండ్రి ముత్యం భిక్షం కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయనను శుక్రవారం డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ పరామర్శించారు. రెడ్యానాయక్ వెంట మాజీ జడ్పీ కో అప్షన్ సభ్యులు మహబూబ్ పాషా, సత్యనారాయణ, అజ్మీరా రెడ్యా, రాంపెల్లి రవి, మునిగే మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# లంచగొండి ఇంజినీర్లు!

- పీఆర్, ఇరిగేషన్, ఆర్అండ్‌బీలో అవినీతి ఆఫీసర్లు
- వరుసగా ఏసీబీ వలకు చిక్కుతున్న అధికారులు
- ఆరు నెలల్లో పదిమందికిపైగా పట్టివేత
- తాజాగా సంగారెడ్డి జిల్లాలో నీటిపారుదలశాఖ ఏఈ..
- రూ. 1 లక్ష తీసుకుంటూ దొరికిపోయిన రవి కిషోర్
- రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న అవినీతి నిరోధక శాఖ..



అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: అవినీతి అధికారులపై ఏసీబీ కొరడా ఝులిపిస్తోంది. లంచావతారుల భరతం పడుతూ ఆటకట్టిస్తోంది. వరుస సోదాలు, ఆకస్మిక దాడులతో అక్రమార్కుల గుండెల్లో దడ పుట్టిస్తోంది. ముఖ్యంగా ఇటీవల పంచాయతీరాజ్, నీటి పారుదల, ఆర్ అండ్ బీ శాఖల్లోని ఇంజినీర్లు వరుసగా ఏసీబీకి చిక్కుతుండటం చర్చనీయం అవుతోంది. ఆరు నెలల్లోనే పది మందికిపైగా ఆఫీసర్లు పట్టుబడ్డారు. తాజాగా సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల నీటి పారుదలశాఖ అసిస్టెంట్ ఇంజినీర్ రవి కిషోర్ రూ. లక్ష లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయాడు.

### రూ. 10 లక్షలు డిమాండ్..

సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం నీటిపారుదలశాఖ ఏఈ రవి కిషోర్ ఏసీబీకి చిక్కాడు. లక్ష రూపాయలు లంచం తీసుకుంటుండగా అధికారులు పట్టుకున్నారు. ఓ రైతు పొలానికి నీరు పారేందుకు వీలుగా చిన్న కల్వర్టు కట్టినందుకు ఏఈ రవి కిషోర్ బెదిరించారు. ఎన్‌ఓసీకి దరఖాస్తు చేసుకోవాలని చెప్పాడు. దీనికోసం లంచం డిమాండ్ చేశారు. తొలుత పది లక్షలు డిమాండ్ చేసి ఏడు లక్షలకు బేరం కుదుర్చుకున్నాడు. ముందుగా రూ. 1 లక్ష ఇవ్వాలని అడగడంతో రైతు ఏసీబీని ఆశ్రయించాడు. దీంతో పక్కా పథకం ప్రకారం పటాన్‌చెరు ఇంజినీరింగ్ సబ్ డివిజన్ కార్యాలయం వద్ద ఏసీబీ అధికారులు రవి కిషోర్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

### వరుస ఘటనలు..

- ఫిబ్రవరి 10న వరంగల్ జిల్లా సంగెం మండలానికి చెందిన పీఆర్ ఏఈ రమేష్ రూ. 10 వేలు లంచం తీసుకుంటూ హన్మకొండలోని సుబేదారిలో ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఇంటి నిర్మాణ అనుమతి కోసం కుంటపల్లి గ్రామానికి చెందిన వ్యక్తిని లంచం డిమాండ్ చేయగా ఆయన ఏసీబీకి పట్టించారు.
- గత నవంబర్ 28న వరంగల్ జిల్లా పరిషత్ కార్యాలయంలో పంచాయతీరాజ్ ఇంజినీర్ కార్తీక్ రూ. 5 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డాడు. కాంట్రాక్ట్ బిల్లు క్లియరెన్స్ కోసం ఓ మాజీ సర్పంచ్‌ను లంచం డిమాండ్ చేయగా, ఏసీబీని ఆశ్రయించారు. హన్మకొండలోని ఓ హోటల్ వద్ద డబ్బు తీసుకుంటూ దొరికిపోయాడు.
- జనవరి 27న మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్లకల్ సర్కిల్‌కు చెందిన అసిస్టెంట్ ఇంజినీర్ సీహెచ్ కృష్ణ ఫిర్యాదుదారుడు నుంచి రూ. 20 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు.
- గత సెప్టెంబర్ 27న జనగామ జిల్లాలో ఆర్ అండ్ బి ఈఈ హుస్సేన్ తో పాటు టెక్నికల్ అసిస్టెంట్ రవీందర్ పట్టుబడ్డాడు. పెట్రోల్ బంక్ ఎన్ వోసీ కోసం రూ. 14 వేలు లంచం తీసుకుంటుండగా జనగామ కలెక్టరేట్లని ఛాంబర్‌లో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.
- గత ఆగస్టు 31న జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ విద్యుత్ శాఖలో డివిజన్ ఇంజినీర్‌గా విధులు నిర్వహిస్తున్న మాలోతు హుస్సేన్ నాయక్ రూ. 20 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి దొరికిపోయాడు.
- గత ఆగస్టు 9న మంచిర్యాల జిల్లా చెన్నూరు ఇరిగేషన్ ఏఈ చేతన్ రూ. 5 వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా చిక్కాడు.
- అక్టోబర్ 29న రాజేంద్రనగర్ ఇంజినీరింగ్ విభాగంలో పనిచేసిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వెంకోబా అవినీతి నిరోధక శాఖకు చిక్కాడు. కాంట్రాక్టర్ నుంచి రూ. 50 వేలు తీసుకుంటుండగా ఏబీసీ అధికారులు పట్టుకున్నారు.
- గత మే 31న హైదరాబాద్ నాంపల్లి రెడ్ హిల్స్‌లోని రంగారెడ్డి జిల్లా ఇరిగేషన్ పర్యవేక్షకు ఇంజినీర్ కార్యాలయంలో నలుగురు ఉద్యోగులు ఏసీబీకి చిక్కారు. రంగారెడ్డి జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా విధులు నిర్వహిస్తున్న బన్సీ లాల్‌తోపాటు మరో ఇద్దరు అసిస్టెంట్ ఇంజినీర్లు కార్తీక్, నికేష్‌తో పాటు లంచం తీసుకుంటుండగా మరో కీలక అధికారిని అధికారులు పట్టుకున్నారు.
- నవంబర్ 30న హైదరాబాదులోని నీటిపారుదల శాఖలో ఏఈ నిఖేష్ కుమార్ ఏసీబీకి చిక్కాడు. అక్రమార్జనకు అలవాటు పడిన నిఖేష్ కుమార్‌తో పాటు సన్నిహితుల ఇళ్లపై ఏసీబీ దాడులు చేసి సుమారు రూ. 100 కోట్లకుపైగా అక్రమస్తులను గుర్తించింది.

## ప్రభుత్వ బడి నుండి

# గురుకుల బడికి..

- టీజీ గురుకుల సెట్ ఫలితాలలో సత్తా చాటిన ఇనుగుర్తి చిన్నబడి విద్యార్థులు
- ఏకంగా 13 మంది ఎంపిక
- విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందిస్తున్న ఇనుగుర్తి గ్రామస్తులు



అక్షర దర్బార్, ఇనుగుర్తి: ఇనుగుర్తి మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు టీజీ గురుకుల సెట్ – 2025 ప్రవేశ పరీక్షలో సత్తా చాటారు.. ఏకంగా 13 మంది విద్యార్థులు ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశాలు పొందేందుకు ఎంపికైనట్లు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.వీరన్న శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గురుకుల సెట్ లో ప్రతిభ చాటిన విద్యార్థులతో పాఠశాలలో కేక్ కట్ చేసి సంబరాలు చేసి విద్యార్థులను అభినందించారు. ఎంపికైన వారిలో జి. నిక్షిత, ఏ. అక్షర, కె. రితిక ప్రియ, వి.నవ్యశ్రీ, డి. వెన్నెల, యు. నిత్యశ్రీ, కె. రిషీక, కె. త్రివేణి, పి. మణికుమార్, జి. చరణ్ తేజ్, బి. రసజ్ఞ, ఎ. గణ, బి. శ్రీవిద్య ఉన్నారు. వీరికి ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చిన అధ్యాపకులు ఎం. వెంకటేశ్వరా చారి ని ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లి తండ్రులు అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు రేవతి, సారంగపాణి, వైడూర్యం, యాకయ్య, వేణు లు పాల్గొన్నారు.

## మంత్రులు, కలెక్టర్లు తినే బియ్యమే

# పేదలు తినాలన్నదే మా లక్ష్యం..

- ఐటీ మినిస్టర్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- కాటారంలో సన్నబియ్యం పథకం పంపిణీ ప్రారంభం



అక్షర దర్బార్, కాటారం: మంత్రుల నుంచి కార్పొరేషన్ చైర్మన్లు, కలెక్టర్లు తినే సన్నబియ్యమే నిరుపేదలు కూడా తినాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ఇలాంటి సన్నబియ్యం అందిస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హ్యాట్సాఫ్ అని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం కాటారం మండల కేంద్రంలోని బీఎల్ఎం గార్డెన్ లో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జరిగిన సన్నబియ్యం ఉచిత పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై కొండపర్తి పద్మకు సన్నబియ్యం అందించి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీ చేయాలని చొరవ తీసుకున్న దేశంలోనే మొదటి రాష్ట్రం మన తెలంగాణ అని అన్నారు. రాష్ట్రం అంతటా ఏప్రిల్ 1 నుండి పీడీఎస్ లో సన్నబియ్యం పంపిణీ ప్రారంభమయ్యిందని తెలిపారు. గతంలో వినియోగదారుల ప్రాధాన్యత తక్కువ ఉన్న దొడ్డుబియ్యం పంపిణీ ఫలితంగా పునః విక్రయం మరియు మళ్లింపు చర్యలు జరిగేవని దాని వల్ల కోట్లాది రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం జరిగిందన్నారు. 3.10 కోట్ల మంది లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ కోసం రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం దాదాపు రూ.2858 కోట్లు అవుతుందని అన్నారు. నిరుపేదలకు సన్నబియ్యం ఇచ్చేందుకు సన్నరకం ధాన్యానికి 2 వేల కోట్ల రూపాయలు బోనస్ ఇచ్చి రైతులకు అండగా నిలిచామని తెలిపారు. ప్రతి వ్యక్తికి 6 కిలోలు చొప్పున నలుగురున్న కుటుంబానికి నెలకు దాదాపు రూ. 1400 ఆదా జరుగుతున్నట్లు తెలిపారు. మంథని నియోజకవర్గంలో 1,17,069 మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరనుందని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ కార్పోరేషన్ ఛైర్మన్ ఐయితా ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, పౌర సరఫరాల అధికారి శ్రీనాద్, పౌర సరఫరాల డిఎం రాములు, మండల ప్రత్యేక అధికారి, డిఆర్డీఓ నరేష్, పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ పాల్గొన్నారు.

శుక్రవారం
04.04.2025
www.aksharadarbar.com
అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక



## అమిత్ షా క్షమాపణలు చెప్పాలి

### చిట్యాల మండలంలో జై బాపు.. జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో నేతలు

అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండలం లోని దూత్ పెల్లి గ్రామంలో శుక్రవారం నాడు జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి, మండల ఇన్చార్జి బానోత్ కిషన్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ దేశంలో మతోన్మాద బిజెపి పార్టీ భారత రాజ్యాంగాన్ని కూనిచేస్తూ రాజ్యాంగ విలువలను మంట కలుపుతూ దళితులు ,అట్టడుగు వర్గాలపై దాడులు ,దౌర్జన్యాలు చేస్తూ అధికారంలోకి వచ్చి నిండు పార్లమెంట్ సభలో అమిత్ షా రాజ్యాంగాన్ని కించపరిచే విధంగా మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకొని భారత జాతికి క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి గారు,చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధుర వంశీ కృష్ణ , జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య ,కార్యదర్శి రాయకమురు మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమరయ్య ,వర్కింగ్ ప్రెసిడెంట్ మూలశంకర్ గౌడ్ , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్లకొండ కుమార్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు ఏకు రవీందర్ ,ఎస్సీ ఎస్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు బొట్ల రవి ,నందరాజు, బుర్ర శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## గుంత తీశారు.. పూడ్చడం మరిచారు

- ప్రమాదకరంగా మారిన గుంత
- ఆందోళనలో వాహనదారులు

అక్షర దర్బార్,తొర్రూరు : నెల్లికుదురు మండలంలోని మేచరాజుపల్లి గ్రామం నుండి అన్నారం వెళ్లే రహదారిలో జియో కంపెనీ వారు తీసిన గుంత ప్రమాదకరంగా మారింది. ఈ గుంత వలన అటువైపు వచ్చిపోయే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి రోడ్డుపై గుంతను పూడ్చివేయాలని స్థానికులు కోరుతున్నారు.



# రికవరీ ఇంకెప్పుడు?

- ఆరు నెలలు అవుతున్నా పురోగతి లేని రాయపర్తి బ్యాంకు దోపిడీ కేసు
- నవంబర్ 19న సుమారు 20 కిలోల బంగారు ఆభరణాలు చోరీ..
- డిసెంబర్‌లో ముగ్గురి పట్టివేత.. పరారీలోనే కీలక నిందితులు
- వారి వద్దే మిగిలిన 90శాతం సొమ్ము..!
- పోలీసులు పట్టించుకోవడం లేదనే విమర్శలు
- నగల కోసం బ్యాంకు చుట్టూ తిరుగుతున్న బాధితులు
- ఇవాళ బ్యాంక్‌కు తాళంవేసి ఖాతాదారుల ఆందోళన
- అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం



బ్యాంకు ముందు ఆందోళన చేస్తున్న ఖాతాదారులు

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: వరంగల్ జిల్లా రాయపర్తిలోని ఎస్‌బిఐ బ్యాంక్‌లో చోరీ జరిగి ఆరు నెలలు అవుతున్నా పోలీసులు కేసును ఛేదించలేకపోతున్నారు. సుమారు 20 కిలోల బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లగా, 15 రోజుల్లో దొంగల ఆచూకీని తెలుసుకుని ముగ్గురిని పట్టుకుని 2.520 కిలోల నగలు స్వాధీనం చేసుకున్నారు. మరో ముగ్గురు కీలక నిందితులు పరారీలో ఉండగా, వారిని పట్టుకోవడంలో, సొత్తును రికవరీ చేయడంలో పోలీస్ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నగల కోసం బాధితులు నిత్యం బ్యాంకు చుట్టూ తిరుగుతూ తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నా ఫలితం లేకుండా పోతోంది. ఈ నేపథ్యంలోనే ఇవాళ ఎస్‌బిఐ బ్యాంకు ముందు ఖాతాదారులు ఆందోళనకు దిగారు. సిబ్బందిని బయటకు పంపి బ్యాంక్‌కు తాళం వేసి బైఠాయించారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆరు నెలలు అవుతున్నా... రేపు, మాపు అంటూ బ్యాంక్ చుట్టూ తిప్పుకుంటున్నారని, అసలు తమ ఆభరణాలు రికవరీ చేస్తారా.. లేదా అని మండిపడ్డారు.

### ఆందోళనలో 650 మంది ఖాతాదారులు..

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని రాయపర్తి ఎస్‌బీఐలో గత నవంబర్ 19న అంతర్ రాష్ట్ర దొంగల ముఠా చోరీకి పాల్పడి 650 మంది ఖాతాదారులకు చెందిన సుమారు 20 కిలోల బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లిన విషయం తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా ఈ ఘటన సంచలనం సృష్టించగా.. పోలీసులు కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. నిందితులను పట్టుకోవడానికి అప్పటి పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా పది ప్రత్యేక పోలీసు బృందాలు ఏర్పాటు చేశారు. వీరు వివిధ రాష్ట్రాల్లో గాలించి పదిహేను రోజుల్లోనే ఉత్తరప్రదేశ్‌కు చెందిన అర్షద్ అన్సారీ, షాకీర్‌ఖాన్, హిమాన్షును పట్టుకున్నారు. డిసెంబర్ 6న సీపీ ముగ్గురు దొంగల అరెస్ట్, 2.520 కిలోల బంగారు ఆభరణాలు, కారు, రూ. పదివేల నగదు రికవరీ చూపించారు. తర్వాత మరొకరిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఆ తర్వాత ఈ కేసులో కీలకంగా ఉన్న మరో ముగ్గురు నిందితులు ఇంకా పరారీలో ఉన్నారు. వీరిని పట్టుకోవడం పోలీసులకు సవాల్‌గా మారింది. వీరి వద్దనే రికవరీ కావాల్సిన మొత్తం బంగారం ఉందని చెబుతున్నారు. నిందితులను అరెస్ట్ చేయకపోవడం, 90 శాతం సొత్తు రికవరీ చేయకపోవడంతో బాధితులు ఆందోళన చెందుతున్నారు.

### బ్యాంక్ కు తాళం

వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని ఎస్‌బిఐ బ్యాంకు ముందు బాధితులు ఆందోళనకు దిగారు. సిబ్బందిని బయటకు పంపి బ్యాంక్‌కు తాళం వేసి బైఠాయించి నిరసన తెలిపారు. తమ ఆభరణాలను రికవరీ చేయడంలో ఎస్‌బిఐ బ్యాంకు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా రని బాధితులు మండిపడ్డారు. అంతేగాక స్పష్టమైన సమాధానం చెప్ప కుండా కాలం వెల్లదీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత నెల 5వ తేదీన బ్యాంకు ముందు ఆందోళన చేయగా బ్యాంకు మేనేజర్, రీజినల్ మేనేజర్‌తో ఫోన్లో మాట్లాడించగా.. ఏప్రిల్ నాలుగో తేదీన రీజనల్ మేనేజ ర్ బ్యాంకుకి వస్తారని, బాధితులకి మేనేజర్ నచ్చచెప్పి పంపించాడు. ఈమేరకు ఇవ్వాల బాధితులు బ్యాంకుకు చేరుకోగా రీజనల్ మేనేజర్ రాకపోవడంతో బాధితులంతా ఆగ్రహంతో అధికారులను నిలదీశారు. వారి నుంచి సరైన సమాధానం రాకపోవడంతో సిబ్బందిని బయటకు పంపి బ్యాంకుకు తాళంవేసి ఆందోళనకు దిగారు.

## యువ నాయకులకే ప్రాధాన్యత

అక్షర దర్బార్, నర్సంపేట : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువ కాంగ్రెస్ నాయకులకు అధిక ప్రాధాన్యత ఉంటుందని వరంగల్ రూరల్ జిల్లా ఇన్చార్జి అండ్ యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రెటరీ, పెద్దెల్లి తేజస్వి ప్రకాష్ తెలిపారు. శుక్రవారం వరంగల్ జిల్లా నర్సంపేట నియోజక వర్గం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్ పటేల్ అధ్యక్షతన యువజన కాంగ్రెస్ జిల్లా స్థాయి ఎక్జిక్యూటివ్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా జిల్లా యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ పెద్దపల్లి తేజస్వి ప్రకాష్ హాజరై మాట్లాడారు. యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్




అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, వరంగల్ తూర్పు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ సలీమ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీ మోడెం ఎల్లగౌడ్, వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొదిల నరేష్, నల్లబెల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్, నర్సంపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్ పాల్గొన్నారు.

## బస్టాండ్ ఉన్నా.. స్టాండింగే..

అక్షర దర్బార్, భీమదేవరపల్లి : పలు ప్రయాణ ప్రాంగణాలు నిరుపయోగంగా మారుతున్నాయి. మండలంలోని కొత్తపల్లి బస్టాండ్ ద్విచక్ర వాహనాలకు పార్కింగ్ అడ్డాగా మారింది. బస్టాండ్ ఉన్న



అందులో కూర్చోలేని పరిస్థితి నెలకొందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎండలో నిలుచునే పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. అధికారుల స్పందించి వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని కొత్తపల్లి గ్రామ ప్రయాణికులు కోరుతున్నారు.

## అమ్మ పేరుతో మొక్కలు నాటండి

### జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్

అక్షర దర్బార్, మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని శుక్రవారం రోజున స్థానిక డిఎఫ్ఓ ఆఫీస్ ఆవరణలో అమ్మ పేరు మీద ఒక చెట్టు పథకం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ ఎస్టీ కమిషనర్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరు ఒక మొక్కను అమ్మ పేరు మీద నాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా డిఎఫ్ఓ విశాల్ మహబూబాబాద్ ఆర్డిఓ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు



# 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం..

- దశలవారీగా ఖాళీల భర్తీ ..
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- పరకాలలో మెగా జాబ్ మేళా..

అక్షరదర్బార్, పరకాల: రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను గుర్తించి దశలవారీగా భర్తీ చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, పురపాలకశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా పరకాలలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో పరకాల నియోజకవర్గ యువతీ, యువకు లకు వివిధ కంపెనీల్లో ఉద్యోగావకాశాల కల్పనకు మెగా జాబ్ మేళాను నిర్వహించారు. ఈ మెగా జాబ్ మేళాకు శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పరకాల, భూపా లపల్లి ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, గండ్ర సత్యనారాయణరావు, కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, తదితరులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముందుగా వివిధ కంపెనీలు జాబ్ మేళాలో నిర్వహిస్తున్న ఇంటర్వ్యూలను మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం ప్రజలకు మేలు చేయాలనే ఆకాంక్షతో ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు కృషి చేస్తుంద న్నారు. తమ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను గుర్తించి దశల వారీగా 2 లక్షల ఉద్యోగాలను కల్పించాలని ఉద్దేశంతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగుల పక్షాన నిలబడాలనే ఉద్దేశంతో మెగా జాబ్ మేళాలను ఎమ్మెల్యేలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. నిరుద్యోగులకు ప్రైవేట్ రంగం లోనూ ఉద్యోగావకాశాలను కల్పించేం దుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. వేలాదిమంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశా లను కల్పించేందుకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టారని అభినందించారు.



మెగా జాబ్ మేళాలో మాట్లాడుతున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

### 26న భూపాలపల్లిలో..

ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ .. మెగా జాబ్ మేళాకు పెద్ద ఎత్తున హాజరైన నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల ను కల్పించాలనే సంకల్పంతో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పిస్తామన్నారు. శిక్షణ పొందిన ప్రతి ఒక్కరికీ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా కృషి చేస్తామన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ మాట్లాడుతూ .. భూపాలపల్లిలోనూ ఈనెల 26వ తేదీన మెగా జాబ్ మేళా నిర్వహించ నున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్స్ పరీక్షలు నిర్వహించి ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తుందన్నారు. కుడా ఛైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే, డీఎఫ్ వో అనూజ్ అగర్వాల్, అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి, వివిధ శాఖల అధికారులు, వివిధ కంపెనీల ప్రతిని ధులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

## కరుణకు డాక్టరేట్

అక్షర దర్బార్,తొర్రూరు : ఫిజికల్ ఎడ్యుకేషన్ లో ఉస్మానియా యూనివర్సిటీ సీనియర్ ప్రొఫెసర్ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో పరిశోధన చేసి కామగాని కరుణ డాక్టరేట్ సాధించారు. మండ లంలోని కంఠాయపాలెం గ్రామానికి చెందిన కామగాని సోమయ్య చిన్న కూతురు కరుణ చిన్నప్పటినుండి చదువులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఫిజికల్ ఎడ్యుకేషన్ లో డాక్టరేట్ పొందడం గ్రామానికి గర్వకారణమని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. అలాగే కుమారుడు కామగాని శ్యామ్ కుమార్ గౌడ్ పోలీస్ ఉద్యోగం సాధించి ఇంటలిజెన్స్ విభాగంలో కానిస్టే బుల్ గా పనిచేస్తున్నాడు. గ్రామస్తులు వీరి ప్రతిభను చూసి ఔరా అని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



## పాలకుర్తిలో బలగం వేణు..

- ఎల్లమ్మ సినిమా లొకేషన్స్ పరిశీలన
- పద్మశ్రీ గడ్డం సమ్మయ్యకు సన్మానం



అక్షరదర్బార్, పాలకుర్తి : తెలుగు చిత్ర పరిశ్రమను ఉర్రూ తలూగించిన బలగం సినిమా దర్శకుడు, జబర్దస్త్ ఫేం వేణు ఎల్దండి పాలకుర్తికి వచ్చారు. నితిన్ హీరోగా, సాయిపల్లవి హీరోయిన్ గా నిర్మించబోయే ఎల్లమ్మ సినిమా లొకేషన్స్ కోసం పాలకుర్తి పరిసర గ్రామాలను పరిశీలించారు. పద్మశ్రీ గడ్డం సమ్మయ్యను ఆయన నివాసంలో కలిసి సన్మానించారు. ఆయనతో పాటు సింధు యక్షగాన కళాకారులతో నాటకాలు వేయించి, సెలక్షన్స్ నిర్వహించారు. సినిమాల పట్ల ఆకర్షణ ఉన్న, అనుభవం ఉన్న యువతీ, యువకులకు అవకాశం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. కాసేపు పాలకుర్తి చౌరస్తాలో ప్రజలతో ముచ్చటించారు, ఆయనతో పాటు రచయిత తిరుపతి (వకీల్ సాబ్) సినిమా బృందం, ప్రొడక్షన్ మేనేజర్ డాక్టర్ మేడారపు సుధాకర్ పాల్గొన్నారు.



# ముమ్మరంగా డ్రంకన్ డ్రైవ్

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



అక్షరదర్బార్, హన్మకొండ: గంజాయి కేసుల్లో రవాణాకు పాల్పడే వ్యక్తులను మాత్రమే కాకుండా గంజాయిని అందిం చేవాడితో పాటు దానిని స్వీకరించే వ్యక్తులను అరెస్టు చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ అన్నారు. ఫిబ్రవరికి సంబంధించి నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లను స్టేషన్ పిలిపించడం కాకుండా, అధి కారులు రౌడీ షీటర్లను వ్యక్తిగతం కలుసుకోవడం లేదా పరి సరాల్లో వుండే వారి నుండి రౌడీ షీటర్ ప్రస్తుత స్థితిగతు లను ఆరా తీయాలన్నారు. ఆస్తి నేరాలకు సంబంధించి అధి కారులు జైలు నుండి విడుదలయ్యే నిందితుల సమాచా రాన్ని సేకరించాలని, ఈ ఆస్తి నేరాల్లో పోలీస్ హట్ స్పాట్‌లుగా గుర్తించి, అధికంగా నేరాలు జరిగే ప్రాంతాల్లో ముమ్మర పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరంగా నిర్వహించడంతో పాటు, ట్రై సిటీ పరిధిలో ట్రాఫిక్ పోలీసులతోపాటు పోలీస్ స్టేషన్ అధి కారులు సైతం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాల న్నారు. సమావేశంలో డీసీపీలు షేక్ సలీమా, రాజమహేం ద్రనాయక్, అంకిత్‌కుమార్, జనగాం ఏఎస్పీ చైతన్య, ఏఎస్పీ మనాన్‌భట్, అదనపు డీసీపీలు రవి, సురేష్‌కుమార్‌తోపాటు ఏసీపీలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్సైలు పాల్గొన్నారు,

## కాంగ్రెస్ నేతకు గుండెపోటు

- సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు



అక్షరదర్బార్, భద్రాచలం: భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు గుండెపోటుకు గురైన ఓవ్యక్తి ప్రాణాలను సీపీఆర్ చేసి కాపాడారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సీతా రాముల కల్యాణ ఏర్పాట్లపై ఆర్డీవో కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. భద్రాచలంలో జరిగే శ్రీరామనవమి ఏర్పాట్ల సమీక్ష సమావేశం అనంతరం సీనియర్ నాయకులు రసూల్ ఇంటికి వెళ్లారు. మంత్రి, ఎమ్మెల్యే వెంట ఉన్న వారిలో మాజీ మండల అధ్యక్షులు తోటమళ్ల సుధాకర్ అనే వ్యక్తి అకస్మాత్తుగా గుండెలో నొప్పి అంటూ పడిపోయారు. తెల్లం వెంకట్రావు డాక్టర్ కావడంతో వెంటనే సీపీఆర్ చేసి సుధాకర్ ప్రాణాలు కాపాడారు. సీపీఆర్ చేసిన తర్వాత అక్కడున్న ఇతర నాయకులు సుధాకర్ను ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు.

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278★ RNI NO. TELTEL/2022/81915